క్లుప్తంగా

శుభకార్యం



వివాహ వేడుకలో పాల్గొన్న మెట్టు, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

రాయదుర్గం: జెడ్పీటీసీ, మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జున కుమారుడి వివాహానికి వైఎస్సార్ సీపీ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ గురువారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శుభకార్యం



వధూవరులతో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: జల్లిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ నేత వన్నూరు స్వామి కూతురు లిఖిత వివాహం కనగానపల్లి మండలం గుడివాండ్లపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో గురువారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ జిల్లా నేత వీరన్న, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, సిద్దారెడ్డి హాజరయ్యారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి

బెళుగుప్ప: విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీనివాస విద్యానికేతన్‌లో కరస్పాండెంట్ శ్రీనివాసులు, హెచ్‌ఎం సుమ, ఎస్‌ఐ శివతో కలిసి విద్యార్థులకు చదువులో రాణించేందుకు దోహదపడే అంశాలను వివరించారు. పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని వివరించారు.

హాస్టల్ వార్డెన్ దాతృత్వం



మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న దృశ్యం

డి హీరేహాళ్ (రాయదుర్గం): డి హీరేహాళ్ బాలుర సంక్షేమ వసతి గృహం వార్డెన్ జి.సత్యనారాయణ ఔదార్యం చాటుకున్నారు. సొంత డబ్బుతో రెండు మరుగుదొడ్లు, మూడు బాత్‌రూమ్‌లు నిర్మించారు. వాటిని గురువారం సంక్షేమ సహాయ అధికారి గంగాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల కష్టాలు చూసి చలించిన సత్యనారాయణ మరుగు దొడ్లు, బాత్‌రూంల నిర్మాణాలకు శ్రీకారంచుట్టడం అభినందనీయమన్నారు. ఇలాంటి సహృదయం అందరిలోనూ ఉండాలన్నారు. సత్యనారాయణను ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. విద్యార్థుల సమక్షంలో వార్డెన్‌ను సన్మానించారు.

నేడు ఎంఎంహళ్లికి మంత్రి రాక

కూడేరు: మండలంలోని ఎంఎంహళ్లి గ్రామానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం వస్తున్నట్లు పంచాయతీ రాజ్ ఏఈ రమణయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.1.99 కోట్లతో ఏర్పాటు చేసిన తారు రోడ్డును ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

గట్టు వెంకటరమణప్ప జయంతి



గట్టు వెంకటరమణప్ప విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కమిటీ సభ్యులు

ఉరవకొండ: స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత గట్టు వెంకటరమణప్ప 125వ జయంతిని గురువారం గాంధీ హరిజన హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ పక్కన శ్రీగాంధీ హరిజన హాస్టల్ ప్రాంగణంలో గట్టు వెంకటరమణప్ప విగ్రహానికి కమిటీ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. కమిటీ సభ్యులు పాల్తూర్ ఆనంద్‌రాజ్, శంకరయ్య, మీనుగగోపాల్ మాట్లాడారు. కమిటీ సభ్యులు ఎర్రిస్వామి, చంద్రశేఖర్, సాకే రమేష్, వన్నూరు స్వామి, సోనియాశీనా పాల్గొన్నారు.

దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా విశ్వనాథ్



మిడతల విశ్వనాథ్



కొమ్మసాని బాలచంద్ర

ఉరవకొండ: ఉరవకొండ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మిడతల విశ్వనాథ్‌ను గురువారం ఎంపిక చేశారు. ఉరవకొండ దేవాంగ సంక్షేమ సంఘాన్ని నియమిస్తూ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలుబడ్డాయి. దేవాంగ ఫంక్షన్‌హాల్ స్థల దాత మిడతల కుటుంబం నుంచి సంఘం అధ్యక్షుడిగా మిడతల విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శిగా కొమ్మసాని బాలచంద్ర, కోశాధికారిగా నిమ్మల వెంకటరమణ, ఉపాధ్యక్షుడిగా చెంగల మహేష్, సభ్యులుగా ఎంసీ నాగభూషణం, దత్తాత్రేయులు, సూర్యనారాయణ, రామాంజనేయులు, సూరజ్‌బాబు, బాలచంద్ర, రంగనాయకులు, వెంకటస్వామి, లక్ష్మీనారాయణ ఎంపికయ్యారు.

మితిమీరితే ముప్పే!

- ప్రమాదకరంగా ఆటో ప్రయాణం
- పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న డ్రైవర్లు
- ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అజాగ్రత్తే!

ఆర్టీసీ బస్సులు, ఆటోల వివరాలిలా..

నియోజకవర్గం	ఆర్టీసీ బస్సులు	ఆటోలు
రాయదుర్గం	64	982
కళ్యాణదుర్గం	60	1,210
ఉరవకొండ	55	1,010
మొత్తం	179	3,202

- డి హీరేహాళ్ మండలం ఓబుళాపురం చెక్ పోస్టు సమీపంలో మంగళూరు నుంచి బళ్లారి వైపు వెళుతున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఓబుళాపురం వైపు ప్రయాణీకులతో వస్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ మారెన్న తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు.
- కళ్యాణదుర్గం– అనంతపురం దారిలో ఇటీవల జరిగిన ఓ ఆటో ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు.
- ఉరవకొండ– అనంతపురం దారిలోనూ ఆటో, లారీ ఢీ కొన్న ఘటనలో ఉపాధి కోసం వెళ్తున్న కూలీలు మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు తరచూ వెలుగుచూస్తున్నా రవాణాశాఖ అధికారులు నామమాత్రపు చర్యలకే పరిమితమవుతున్నారు.

రాయదుర్గం:



ఆటోలో వెనుక నిల్చొని ప్రయాణిస్తున్న దృశ్యం



పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలు

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో రోడ్లు బాగున్నా సక్రమంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను నడపడంలేదు. దీంతో పల్లె, పట్టణాలకు ఎక్కడికి వెళ్లాలన్నా విధిలేని పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకొని ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించకుండా పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. గార్లదిన్నె సమీపంలోని 44వ జాతీయ రహదారిపై ఇటీవల ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ప్రమాదంలో కూలీలు దుర్మరణం చెందారు. ఈప్రమాదం ఎంతో మంది హృదయాలను కలచివేసింది.

కర్ణాటక సరిహద్దునున్న రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోనూ పలుచోట్ల ఇలాంటి ఘటనలు వెలుగుచూస్తున్నా కట్టడికి చర్యలు చేపట్టలేదు. వేరుశనగ పంట తొలగించేందుకు ఆటోల్లో 20 నుంచి 25 మంది కూలీలు తరలిస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్న దృశ్యాలు కనిపిస్తూనే ఉన్నాయి.

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ ఆర్టీసీ డిపోల్లో 179 బస్సులు ఉన్నాయి. అందులో 168 బస్సులు మాత్రమే నడుస్తున్నాయి. ఇందులో ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్‌లగ్జరీ, అల్ట్ర పల్లె వెలుగు పోనూ గ్రామీణ పల్లెవెలుగు బస్సులు నామమాత్రంగా కనిపిస్తున్నాయి. గతంలో బస్సులపై మాత్రమే ప్రయాణికులు ఆధార పడాల్సి వచ్చేది. ప్రస్తుతం గ్రామానికి 10 నుంచి 20 అప్పి డీజిల్ ఆటోలు, టాటా మ్యాజిక్‌లు, మ్యాక్సీ క్యాబ్‌లు పుట్టుకురావడంతో కలెక్షన్ల సాకుతో చాలా గ్రామాలకు బస్సు సర్వీసులు రద్దు చేశారు. మూడు నియోజకవర్గాల్లోనూ సుమారు 3,202కు పైగా ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు ఉంటాయి. ఈ నేపథ్యంలో రూట్లన్నీ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వదిలేశారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. ఆర్టీసీ నష్టాల్లో కూరుకుపోవడం ఇదీ ఓ కారణం. దాదాపు అన్ని గ్రామాలకు నైట్‌హాల్ట్ సర్వీసులు ఎత్తేశారు. ఒకప్పుడు కలుగోడుకు గంటకో సారి ఆర్టీసీ బస్సు నడిచేది. రాత్రికి అక్కడే బసచేసి వేకువజామున ఐదు గంటలకే నిండుగా పాలవ్యాపారులు, ప్రయానికులతో వచ్చేది. ప్రస్తుతం విద్యార్థులకు మినహా మిగిలిన ట్రిప్పులన్నీ రద్దుచేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో 162 గ్రామాలకు గాను సరిగ్గా వంద గ్రామాలకు సైతం బస్సులు నడపడం లేదు. కళ్యాణదుర్గం, ఉరవకొండ లోనూ ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. దీంతో ఆటోల్లో ప్రయాణం ప్రమాదం అని తెలిసినా తప్పని పరిస్థితుల్లో ఎక్కాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. గ్రామాలకు సరిపడా పల్లెవెలుగు బస్సులు నడిపి ప్రజల ప్రణాలకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. ఈ దిశగా ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కడప ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు రాయదుర్గం వాసి కావడంతో ఈ సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

పల్లెవెలుగులు నడుపుతాం

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అవసరమైన గ్రామాలకు పల్లెవెలుగు బస్సులు పునరుద్ధరించేలా చర్యలు చేపడతామని ఆర్టీసీ డీఎం లు శ్రీనివాసులు, రామచంద్ర, బాలజీ దయల్ తెలిపారు. బస్సులు వేశాక ప్రజలు ఆటోల్లో ప్రయాణించడం మానుకోవాలన్నారు.కలెక్షన్లు పెరిగితే సర్వీసు రద్దుకాకుండా కొనసాగిస్తామని తెలిపారు. ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం ఆర్టీసీ బస్సులు మాత్రమేనని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



రోడ్డు నిబంధనలు అతిక్రమించే వారిపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కఠిన చర్యలు చేపట్టాం. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులు తరలించే ఆటోలపై ఉక్కుపాదంమోపాం. డివిజన్ వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాం. డ్రైవింగ్ లైసెన్సులు, ఇన్సూరెన్సు లేని వాహనాలను సీజ్ చేయించాం. ర్యాష్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించాం. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహన దారులకు అపరాధ రుసుం విధించాం. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తాం. ప్రయాణం చేసే ముందు ప్రజలు ఆలోచించాలి. ఏది సురక్షితమో తెలుసుకోవాలి. పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కిస్తే ఆటో డ్రైవర్లను ప్రశ్నించాలి.

– రవిబాబు, డీఎస్పీ, కళ్యాణదుర్గం

అందరికీ ఆదర్శం పూలే జీవితం



పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మెట్టు గోవిందరెడ్డి



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు

రాయదుర్గం: సామాజిక ఉద్యమనేత జ్యోతిబా పూలే జీవితం అందరికీ ఆదర్శమని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసం వద్ద జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పార్టీ నాయకులతో కలసి పూలే చిత్రపటానికి పూలమాలువేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన అడుగుజాడుల్లో నడిచిన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలన సాగించారని గుర్తుచేశారు. కులాలు, పార్టీలు, మతాలు ఇలా ఏవీ చూడకుండా అర్హతే ప్రమాణికం చేస్తూ ఇంటికే సంక్షేమ పథకాలు చేర్చిన గొప్ప వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంశించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, గుమ్మఘట్ట మండల కన్వీనర్లు అరవ శివప్ప, గౌని కాంతారెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, పొరాళ్ల గోవిందరాజులు, శారద, కో–ఆప్షన్ సభ్యులు దిలవర్‌బాష, నజీర్, శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జులు గంగాధర, వైజాగ్ రవి, రామాంజినేయులు, మాజీ జెడ్పీటీసీ వన్నప్ప, నాయకులు పొరాళ్ల శివ, తాళ్లకెర వీరభద్రారెడ్డి, బీటీపీ గోవిందు, పాటిల్ వెంకటరెడ్డి, కలుగోడు లక్ష్మీకాంతరెడ్డి, మెకానిక్ బాషా పాల్గొన్నారు.

శెట్టూరు: అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి ఆర్డీటీ మోడల్ పాఠశాలలో గురువారం నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వన్నూరుస్వామి, దళిత నాయకులు ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, ప్రవీణ్, నాగభూషణ, బాబు, దేవిలాల్ పాల్గొన్నారు.

పూలే ఆశయాలను కొనసాగిద్దాం

కళ్యాణదుర్గం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్లు లక్ష్మన్న, తిరుమల వెంకటేశులు, పరమేశ్వరప్ప, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్, హరి, ఆటో అంజి, ఎల్ఐసీ మురళి, మల్లికార్జున, పాతలింగప్ప, గంగాధర, జిన్నా బాబా, యువ నాయకులు చరణ్, చిరు, ప్రసాద్, పృథ్వీ, రాంప్రసాద్ పాల్గొన్నారు.

చాబాలలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

వజ్రకరూరు: మండలంలోని చాబాల గ్రామ సచివాలయంలో గురువారం మహాత్మాజ్యోతిరావ్ పూలే వర్ధంతి వేడుకలు గురువారం నిర్వహించారు. సర్పంచు మల్లెల జగదీష్ మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు లాలుసాబ్, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, చంద్రకళ, వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. వజ్రకరూరులోని బీసీ బాలుర వసతి గృహంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. జేవీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యాయులు క్రాంతి, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవత విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట



ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శెట్టూరు: మండలంలోని కైరేవులో గ్రామ దేవత మారెమ్మ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట గురువారం నిర్వహించారు. ప్రత్యేక హోమం, పూజా కార్యక్రమాలతో మారెమ్మ గ్రామ దేవత విగ్రహాన్ని ప్రతిష్టించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, నాయకులు ఉమా మహేశ్వరనాయుడు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్టతో పాటు నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. ఆలయ శిఖరంపై కలశ ప్రతిష్ట నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్ల గంగాధర, హనుమంతరాయుడు, ప్రతాప్, జయన్న, శ్రీరాములు, ఎర్రిస్వామి, వన్నప్ప, ఈరన్న, ఎమ్మెస్ రాయుడు, తలారి వెంకటేశులు, అంజి, గోపారం శ్రీనివాసులు, లక్ష్మన్న, సత్తి, రంగనాథ శెట్టి, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం పర్యవేక్షణలో అన్ని రకాల నూనెలు

కుందుర్పి: మండల కేంద్రంలో కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో అన్ని రకాల నూనెలను ప్రజలకు అందిస్తున్నట్లు సంస్థ సీఈఓ నరసింహమూర్తి, అధ్యక్షుడు లక్ష్మీపతి తదితరులు తెలిపారు. సంస్థ పర్యవేక్షణలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ రీసెర్చ్ న్యూఢిల్లీ డాక్టర్ టీఆర్ శర్మ గురువారం హైదరాబాదులో ప్రారంభించామని వారు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు సరసమైన ధరలకు వచ్చే డిసెంబర్ నెల నుంచి అందించనున్నట్లు తెలిపారు. వంట నూనెలతో పాటు కొబ్బరినూనె, సన్‌ఫ్లవర్, ఆముదం తదితర నూనెలు అందిస్తున్నట్లు సీఈఓ తెలిపారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

బెళుగుప్ప: మండలంలోని ఆవులెన్నకు చెందిన వివాహిత ఇందు (22) కనిపించలేదని స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎస్‌ఐ శివ మాట్లాడుతూ ఇందు ఇందు భర్త అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

కూడేరు: విద్యార్థులు ఆరోగ్యంపై అశ్రద్ధ చూపొద్దని, జాగ్రత్తలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని హెల్త్ సూపర్ వైజర్లు యశోద, రవీంద్రలు తెలిపారు. కూడేరు జెడ్పీహైస్కూల్ బెస్ట్ స్కూల్‌గా ఎంపికయ్యింది. దీంతో గురువారం విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు చేశారు. పిల్లలు వారి వయసుకు తగ్గ ఎత్తు, బరువు ఉన్నారా? లేదా. బీపీ, షుగర్, రక్తంలో హిమోగ్లోబిన్ , కంటి, జ్వరం, కామెర్లు, దగ్గు పరీక్షలు నిర్వహించారు. రిపోర్ట్‌ను విద్యార్థులకు కేటాయించిన బుక్‌లెట్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, ఎంఎల్‌హెచ్‌పీలు షిరీన్, కరిష్మా, చంద్రకళ, ఏఎన్‌ఎంలు చంద్రకళ, సుశీల, మాధవి, త్రివేణి, రమేష, ఆశా వర్కర్లు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీమా సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలి

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం డివిజన్‌లో రబీ సీజన్‌లో టమాట పంట సాగు చేసే రైతులు వాతావరణ బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఉద్యాన అధికారి కృష్ణతేజ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని బోరంపల్లిలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. టమాట పంటను సాగు చేసిన రైతులు ఈ–క్రాప్ బుకింగ్ చేసుకొని ఎకరాకు రూ.1,600 ప్రీమియం చెల్లిస్తే పంట నష్టపోయిన తర్వాత ఎకరాకు రూ.33 వేలు బీమా పొందొచ్చన్నారు. మామిడి పంట సాగుకు బ్యాంక్ రుణం తీసుకున్న రైతులు ఆయా బ్యాంక్‌లో ప్రీమియం చెల్లించాలన్నారు. వివరాలకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా మేనేజర్ కృష్ణసాగర్ సెల్: 9912275799లో సంప్రదించాలన్నారు.

వేతనాలు చెల్లించాలని ఆయాల నిరసన

రాయదుర్గంటౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు వేతన బకాయిలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎంఈఓ కార్యాలయం వద్ద ఆయాలతో కలిసి నిరసన తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంతోపాటు మండల పరిధిలోని 80 ప్రభుత్వ పాఠశాలల్లో 97 మంది ఆయాలు పని చేస్తున్నట్లు చెప్పారు. గత జూలై నెల నుంచి వేతనాలు అందక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయాలు ఎర్రమ్మ, అంజినమ్మ, సుజాత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రెడీమేడ్ గార్మెంట్స్, జాబ్‌వర్క్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక



ఎన్నికైన రెడీమేడ్ గార్మెంట్స్, జాబ్ వర్క్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం రెడీమేడ్ గార్మెంట్స్, జాబ్ వర్క్ ఓనర్స్ అసోసియేషన్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ సలహాదారులుగా పుడుగోసి శివపుత్ర, మిట్టి శ్రీనివాసులు, వగ్గా కృష్ణ, అసోసియేషన్ అధ్యక్షుడిగా బూదూరు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడిగా దబ్బిడి శివన్న, ప్రధాన కార్యదర్శిగా దబ్బిడి నాగరాజు, కార్యదర్శులుగా చుంచుల రవి, వాసె ప్రకాష్, మాంత ఆనంద్, శ్యావె జగదీష్, బూదార్పు వెంకటేశులు, కోశాధికారిగా నాగళ్లి నాగరాజు, ఈసీ మెంబర్లుగా బజారు అశోక్, దేవిరెడ్డి ప్రకాష్, పూలు అశోక్, బూదార్పు రాఘవేంద్ర, వన్నూళు కృష్ణ, దూపద అశోక్, గణప సిద్దప్ప, బజారు మురళీకృష్ణ, మాదుగొండె సత్యనారాయణ, బుగుడె చన్న, కండె రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డ్రైల్యాండ్ హార్టికల్చర్ బిల్లులు ఇవ్వాలని నిరసన

కుందుర్పి: ఉపాధి హామీ పథకం కింద సాగు చేసిన డ్రైల్యాండ్ హార్టికల్చర్ బిల్లులు ఇవ్వాలని ఉపాధి హామీ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఎర్రగుంట, జంబుగుంపల పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ మద్దతు రైతులకు బిల్లులు ఇచ్చేదిలేదని ఆయా పంచాయతీల టీడీపీ ముఖ్యనాయకులు చెబితేనే బిల్లులు పెడతామని ఆయా గ్రామాల ఉపాధి సిబ్బంది చెప్తున్నట్లు రైతులు నవనీత, తిమ్మక్క, ఈరన్న, రామకృష్ణ, తిప్పేస్వామి తదితరులు తెలిపారు. ఒక్కో రైతుకు 4 నెలలుగా రూ.45 వేల నుంచి రూ. 60 వేల వరకు బిల్లులు అందాల్సి ఉందన్నారు. పార్టీల పేరుతో బిల్లులు పెండింగ్ పెట్టడం సరికాదని సర్పంచులు వన్నూర్‌రెడ్డి, గంగాధర తదితరులు తెలిపారు. ఈవిషయమై ఇన్‌చార్జ్ ఏపీఓ రవీంద్రను అడగ్గా ఎంపీడీఓ పోస్టు ఖాళీగా ఉందని, కేవలం తాను ఇన్‌చార్జ్‌గా మాత్రమే తీసుకున్నానన్నారు.

విద్యార్థుల సమస్యలపై దృష్టిపెట్టండి

కణేకల్లు: విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్, మెస్ బిల్లులను చెల్లించాలని, విద్యార్థులకు బెడ్‌షీట్లు, మూడు జతల యూనిఫాంలు సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘం జిల్లా కార్యదర్శి శాంతరాజ్, విద్యార్థి సంఘం నాయకులు బాబా ఫకృద్దీన్, గంగరాజు, ఆనంద్‌రాజు, విజయ్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

బొమ్మనహాళ్: మండలంలోని గురుకుల ట్రైబల్ పాఠశాలలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి. మోహన్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 30న ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యాక్రమంలో హరిత దివ్యాంగుల సేవా సమితి సభ్యులు రాము, శ్రీను, భాస్కర్, అశోక్, మణి, రామకృష్ణ, చంద్రశేఖర్ నాయక్, అంజినాయక్, ధరణి కుమార్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

బ్రహ్మసముద్రం: మండలంలోని పాలవెంకటాపురం గ్రామం సమీపంలోని ఆటవీ ప్రాంతంలో గురువారం ముగ్గురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.20,5550 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరేంద్రకుమార్ తెలిపారు.

వైభవంగా కార్తీక దీపోత్సవం



దీపారాధనలో పాల్గొన్న మహిళలు

రాయదుర్గంటౌన్: మల్లాపురంలో విప్రమలై లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం కార్తీక దీపోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు రామ్మూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో ఉదయం స్వామికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నైవేద్య పూజలు చేశారు. అనంతరం సాయంత్రం 6:30 గంటలకు భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరుకాగా, సామూహిక దీపారాధన జరిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక గురువారం పూజలు

పట్టణంలోని షిర్డీసాయినాథుడి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గురువారం విశేష పూజలు జరిగాయి. అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని భంభం స్వామి దర్గాలో మహాయోగి భంషేక్ అబ్దుల్‌స్వామి జీవసమాధికి గురువారం పూజలు, ప్రత్యేక ఫాతెహ పఠించారు.

వైఎస్ జగన్‌ను కలిసిన గిరిజన సంఘం నాయకులు



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన గిరిజన సంఘం నాయకులు

వజ్రకరూరు: తాడేపల్లిగూడెంలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని వెంకటాంపల్లి తండా సర్పంచు కొర్రా శివాజీనాయక్, వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి సామానాయక్ తదితరులు గురువారం కలిశారు. మండలంలో అటవీ భూములు సాగు చేస్తున్న గిరిజన రైతులకు సాగుహక్కు పట్టాలు మంజూరయ్యేలా చూడాలని ఈసందర్భంగా వారు వైఎస్ జగన్‌ను కోరారు. అనంతరం గ్రామాల్లో ప్రస్తుత పరిస్థితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. అనంతరం పార్టీ అధినేత మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

వన్నూరప్ప మృతి తీరని లోటు



ఆస్పత్రిలో వన్నూరప్ప మృతదేహాన్ని చూస్తున్న మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: ఉదిరిపికొండకు చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బోయ వన్నూరప్ప (55) మృతి పార్టీకి తీరని లోటు అని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ఇటీవల వన్నూరప్ప రోడ్డు ప్రమాదానికి గురై అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విశ్వేశ్వర రెడ్డి ఆస్పత్రికి వెళ్లి వన్నూరప్ప మృత దేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్ సీపీ జిల్లా నేత వీరన్న, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, సిద్ధారెడ్డి, నరేష్, ఆనంద్, నాగేంద్ర పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపిక



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఉరవకొండ: స్థానిక ఎస్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల హెచ్‌ఎం వీరన్న, పీడీ రాజేష్ తెలిపారు. గురువారం హెచ్‌ఎం మాట్లాడుతూ నంద్యాలలో ఈనెల 25న జరిగిన అండర్–14 గ్రూప్–బి సెపక్‌తక్రా రాష్ట్ర స్థాయి పోటీల్లో రాజు, మురళీ, బాలికల విభాగంలో హన్సిక మొదటి స్థానంలో నిలిచారన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన వీరిని డిసెంబర్‌లో కేరళలో జరిగే జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో అండర్–17 విభాగంలో మహ్మద్ ఆసీఫ్, పల్నాడులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్–14 ఖోఖోలో అశోక్, హేమంత్ ప్రతిభ చూపారన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో గురుకులం విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులు, టీచర్‌ను అభినందిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక శివరామిరెడ్డి కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ గురుకులం విద్యార్థినులు జాతీయ స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ జ్ఞానప్రసూన తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎంఈఓ ఈశ్వరప్ప హాజరయ్యారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అక్టోబర్ 2న నేషనల్ ఎడ్యుకేషన్ అండ్ హ్యూమన్ రీసోర్స్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ వారు ఆలిండియా స్వచ్ఛభారత్ ఆర్ట్ కాంపిటీషన్ నిర్వహించారన్నారు. ఈపోటీల్లో తమ పాఠశాలకు చెందిన సుప్రియ, సుమంత, హేమలత నేషనల్ లెవెల్ కాంపిటీషన్‌లో మొదటి బహుమతి సాధించారన్నారు. కాంపిటీషన్‌కు శిక్షణ ఇచ్చిన గైడ్ టీచర్ లైబ్రేరియన్ కుళ్లాయమ్మకు ఇన్‌స్పైరింగ్ టీచర్ అవార్డు వచ్చిందన్నారు.